

ఆభరణాలు దోచేసి.. ఆపై వదిలేసి..
ఓ వృద్ధురాలు నెల్లూరులో బాలుడిని కిడ్నాప్ చేసి బంగారు ఆభరణాలు దోచుకుని వదిలేసింది. పోలీసులు గంటల వ్యవధిలో బాలుడిని గుర్తించి తల్లి చెంతకు చేర్చారు.

8లో



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు)	రూ.61,630
22 క్యారెట్ల ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.5,505
3 శాతం జీఎస్టీతో	రూ.5,670
నవర (8 గ్రా)	రూ.45,360

గరిష్టం/కనిష్టం
34.2 /25.5

వాతావరణం
శుక్రవారం గాలిలో 72 శాతం తేమ ఉంది. శనివారం జిల్లాలో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ ప్రకటించింది.



న్యూస్‌రీల్

జెడ్పీలో కారుణ్య నియామకాలు


ఉత్తర్వులు అందజేస్తున్న అరుణమ్మ

నెల్లూరు(పొగతోట): జిల్లా పరిషత్ యాజమాన్య పరిధిలో కారుణ్య నియామకాలు చేపట్టారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులను నెల్లూరులోని జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, సీఈఓ బి.చిరంజీవి శుక్రవారం అందజేశారు. సింగరవేలు మేరీగోల్డ్‌ను కోవూరు ఎంపీడీఓ కార్యాలయంలో, అనుమాల ఇందిరను బుచ్చిరెడ్డిపాళెం జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో, మల్లారపు పద్మను విడవలూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్స్‌గా నియమించారు.

6,707 పొగాకు బేళ్ల విక్రయం



మర్రిపాడు: మండలంలోని డీసీపల్లి పొగాకు బోర్డు వేలం కేంద్రానికి శుక్రవారం 821 బేళ్లు రాగా వాటిలో 810 బేళ్లను కొనుగోలు చేశారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. మిగిలిన 11 బేళ్లలో 10 నోసేల్, 1 సీఆర్‌గా గుర్తించారు. 1,11,179 కిలోల పొగాకు అమ్ముడు కాగా రూ.2,21,75,102ల వ్యాపారం జరిగింది. ఒక కిలోకు గరిష్టంగా రూ.200, కనిష్టంగా రూ.185, సగటున రూ.199.45 ధర లభించింది. 8 కంపెనీలు పాల్గొన్నారు.

- కలిగిరి: కలిగిరి పొగాకు వేలం కేంద్రానికి శుక్రవారం జనరల్ క్లస్టర్‌కు చెందిన రైతులు 6,353 బేళ్లను అమ్మకానికి తీసుకురాగా 5,897 బేళ్లను కొనుగోలు చేశారని 456 బేళ్లను తిరస్కరించారని వేలం నిర్వహణాధికారి మహేష్‌కుమార్ తెలిపారు. కిలో పొగాకుకు గరిష్టంగా రూ.200, కనిష్టంగా రూ.155, సగటున రూ.197.44 ధర లభించింది. వేలంలో 8 కంపెనీలు పాల్గొన్నాయి.

సోమశిలలో 55.414 టీఎంసీలు



సోమశిల: సోమశిల జలాశయంలో శుక్రవారం సాయంత్రానికి 55.414 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పెన్నార్ డెల్టాకు 200 క్యూసెక్కులు, ఉత్తరకాలువకు 403, దక్షిణకాలువకు 50, కండలేరుకు 300 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయంలో 97.278 మీటర్ల నీటి మట్టం నమోదైంది. సగటున 320 క్యూసెక్కుల నీరు ఆవిరి రూపంలో వృథా అవుతోంది.

నమ్మకద్రోహులు

వైఎస్సార్‌సీపీ నుంచి ఆనం, కోటంరెడ్డి, మేకపాటి సస్పెన్షన్
- పార్టీ వ్యతిరేక కార్యకలాపాలతో ఎమ్మెల్యేలపై జనాగ్రహం
- గతంలోనూ సస్పెన్షన్ల చరిత్ర
- వింజమూరులో ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం


వింజమూరు: చంద్రశేఖర్‌రెడ్డి దిష్టిబొమ్మకు చెప్పుల దండ వేసి దహనం చేసేందుకు తీసుకెళ్తున్న నాయకులు

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: విశ్వసనీయత, విలువల్లేని రాజకీయ నేతల వల్ల నెల్లూరు జిల్లాకు చెడ్డపేరు వస్తోంది. వైఎస్సార్‌సీపీ బీ ఫారం ద్వారా ప్రజా క్షేత్రంలో ఎమ్మెల్యేలుగా విజయం సాధించిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి (నెల్లూరు రూరల్), మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి (ఉదయగిరి), ఆనం రామనారాయణరెడ్డి (వెంకటగిరి) పార్టీకి వెన్నుపోటు పొడిచి ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి ఓటు వేయడంపై జనాగ్రహం వెల్లువెత్తుతోంది. వైఎస్ కుటుంబానికి వీర విధేయులమని నిత్యం వల్లించిన ఆ ముగ్గురు శాసనసభ్యులు డబ్బు కోసం తల్లిపాలు తాగి రొమ్ము గుద్దినట్టుగా ప్రవర్తించారని ప్రజానీకం ఛీ కొడుతోంది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై వైఎస్సార్‌సీపీ అధిష్టానం శుక్రవారం సస్పెన్షన్ వేటు వేయడంతో సింహపురి రాజకీయ కట్టప్పలకు సరైన గుణపాఠం చెప్పారనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

అప్పుడు తండ్రి, ఇప్పుడు తనయుడు

వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి కుటుంబంలో రాజకీయ సస్పెన్షన్ల చరిత్ర ఉంది. టీడీపీలో సంక్షోభ సమయంలో నాదెండ్ల భాస్కర్‌రావుకి రామనారాయణరెడ్డి తండ్రి వెంకటరెడ్డి మద్దతు ఇవ్వడంతో అప్పట్లో ఆయన్ను సస్పెండ్ చేశారు. అనంతరం దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి రామనారాయణరెడ్డికి మంత్రి పదవి ఇచ్చి ఆ కుటుంబానికి ఎనలేని ప్రాధాన్యత కల్పించారు. రాజకీయ గుర్తింపు వచ్చేలా చేశారు. వైఎస్సార్ తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండాల్సిన ఆనం కుటుంబం వ్యతిరేకంగా పనిచేసింది. అయినా 2019 ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద మనసు చేసుకుని వెంకటగిరి సీటును రామనారాయణరెడ్డికి ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించారు. మంత్రి పదవి ఇవ్వలేదని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుండడంతో ఆయన్ను పార్టీ దూరంగా పెట్టింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీకి వెన్నుపోటు పొడవడంతో సస్పెండ్ చేసింది.

గతంలో కూడా..

ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేస్తూ ఇప్పటికి రెండుసార్లు సస్పెండ్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి 2007లో జరిగిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థిని కాదని ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి విజయానికి సహకరించారు. దీంతో మేకపాటిని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అప్పట్లో మేకపాటి వ్యవహారశైలి చర్చనీయాంశంగా మారింది. వైఎస్ కుటుంబానికి వీర విధేయుడిగా ఉన్న మేకపాటి రాజమోహన్‌రెడ్డి సోదరుడైన చంద్రశేఖర్‌రెడ్డికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2012లో జరిగిన ఉప ఎన్నికల్లో ఘన విజయం దక్కేలా చేశారు. 2014లో ఓటమి చెందినా 2019లో మళ్లీ టికెట్ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించారు. ఈ దఫా మాత్రం మేకపాటి తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం సొంత కుటుంబంపైనే తిరుగుబాటు చేసినట్లు చెబుతున్నారు. అవినీతి, అక్రమాలను ప్రోత్సహించి వసూళ్ల రాజాగా మారారు. అతని తీరుపై ఫిర్యాదులు వెల్లడంతో పార్టీ అధిష్టానం మందలించింది. ఈక్రమంలో వచ్చే ఎన్నికల్లో టికెట్ రాదన్న సంకేతాలతో చంద్రశేఖర్‌రెడ్డి టీడీపీ నేతలతో లోపాయికారి ఒప్పందం చేసుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి ఓటు వేశారు. నమ్మకద్రోహం చేసిన చంద్రశేఖర్‌రెడ్డి దిష్టిబొమ్మను వింజమూరులో శుక్రవారం దహనం చేశారు.


కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి


మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి


ఆనం రామనారాయణరెడ్డి

కొండాపురంలో..

కొండాపురం: మండలంలోని కొమ్మి గ్రామంలో పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు శుక్రవారం ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆయన ఫ్లెక్సీకి చెప్పులు వేలాడదీశారు. అనంతరం చెప్పులతో కొట్టి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గానికి పట్టిన పీడ విరగడైందని ఆనందం వ్యక్తం చేశారు. టీడీపీకి అమ్ముడుబోయిన చంద్రశేఖర్‌రెడ్డికి సరైన శిక్ష వేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మన్నం వెంకటసుబ్బయ్య, మాల్యాద్రి, ప్రభాకర్, ఖాజారంతుల్లా, హరి చౌదరి, తేజ నాయక్, మధు, రాజేష్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.


కొమ్మిలో మేకపాటి దిష్టిబొమ్మను దహనం చేసిన నేతలు

ఆది నుంచి శ్రీధర్‌రెడ్డిది అదే తీరు

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తీరు ఆది నుంచి వివాదాస్పదమే. విద్యార్థి సంఘం నుంచి బీజేపీలో చేరిన ఆయన రూరల్ మండలాధ్యక్షుడిగా పోటీ చేసి ఓటమి చెందారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతుండడంతో 1989లో ఆ పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారు. కాంగ్రెస్ పార్టీలో చేరి నేదురుమల్లి జనార్దనరెడ్డి సహకారంతో యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ పదవి తెచ్చుకున్నారు. తర్వాత నేదురుమల్లితో విభేదించి అప్పటి పీసీసీ చీఫ్ హనుమంతరావు చెంతన చేరారు. ఆపై పి.జనార్దనరెడ్డి, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి వద్దకు వెళ్లారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి కోటంరెడ్డికి ప్రాధాన్యత ఇచ్చి ఓ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి ఇచ్చారు. వైఎస్ మరణంతో మారిన రాజకీయ సమీకరణాల నేపథ్యంలో జగన్‌మోహన్‌రెడ్డి ఓదార్పు యాత్రలో శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. జగన్ సముచిత స్థానం కల్పించి 2014, 2019 ఎన్నికల్లో టికెట్ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించారు. అధికారం చేతిలో ఉందని విర్రవీగిన కోటంరెడ్డిపై అధిష్టానం సీరియస్ కావడంతో ఫోన్ ట్యాపింగ్ పేరుతో డ్రామా చేసి టీడీపీతో లోపాయికారి ఒప్పందం చేసుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆత్మ ప్రభోదానుసారం ఓటు వేస్తానంటూ టీడీపీ అభ్యర్థికి ఓటు వేసి పెంచి పెద్ద చేసిన వైఎస్సార్‌సీపీకి వెన్నుపోటు పొడిచారు.

జీవీకే హంతకులకు యావజ్జీవం

- ఆస్తి కోసం దుర్మార్గంగా వ్యవహరించిన భార్య, కుమారుడు
- మరికొందరితో కలిసి హత్యకు పాల్పడిన వైనం
- సంచలన తీర్పు వెల్లడించిన న్యాయస్థానం


డాక్టర్ విజయ్‌కుమార్ (ఫైల్)


ప్రధాన నిందితురాలు ఉషారాణిని సబ్‌జైలుకు తరలిస్తున్న పోలీసులు

నెల్లూరు(అర్బన్): గుడుగుంట విజయ్‌కుమార్.. డాక్టర్ జీవీకేగా జిల్లా ప్రజలకు సుపరిచితుడు. ఓ వైపు వైద్యుడిగా పేద ప్రజలకు సేవలందిస్తూనే మరో వైపు సామాజిక ఉద్యమాలు నడిపారు. జనవిజ్ఞానవేదిక రాష్ట్ర కన్వీనర్‌గా.. సారా వ్యతిరేక ఉద్యమానికి కన్వీనర్‌గా పనిచేశారు. అక్షరాస్యత ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. మంచి వ్యక్తిగా ప్రజల్లో పేరు సంపాదించారు. అయితే కుటుంబసభ్యులే ఆయన పాలిట శాపంగా మారారు. ఆస్తి కోసం కట్టుకున్న భార్య, కన్న బిడ్డ కిరాయి హంతకులతో కలిసి సభ్య సమాజం తలదించుకునేలా ఆయన్ను హత్య చేశారు. ఈ కేసు అప్పట్లో సంచలనం రేపింది. నెల్లూరు మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి సత్యవాణి శుక్రవారం ఈ కేసులో ఐదుగురికి యావజ్జీవ శిక్ష విధించారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం పలు కుటుంబాలను వీధులపాలు చేసింది. కాగా ఇటీవల కాలంలో జిల్లా పరిధిలో ఒకే దఫా ఐదుగురికి యావజ్జీవ శిక్షలు పడిన సంఘటనల్లేవు.

ప్రేమ ఏమైంది?

డాక్టర్ విజయ్‌కుమార్, కావలికి చెందిన ఉషారాణి ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఇద్దరూ విద్యావంతులే. మొదట్లో ఒకరికొకరు తోడు అన్న చందంగా ఉన్నారు. అనేక ఉద్యమాల్లో కలిసి చురుగ్గా పనిచేసిన వారే. ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చారు. ఒకరు సుందరయ్య, మరొకరు కుమార్తె లెనీనా. అయితే వారి మధ్య ఏమైందో కానీ అనుమానం అనే పెనుభూతం వెంటాడింది. భార్యాభర్తలకు పొసగలేదు. బిడ్డలు చిన్న వయసులో ఉండగానే విజయ్‌కుమార్ తన తల్లితో కలిసి వేదాయపాళెంలో ఉండేవారు. భర్తపై ఉషారాణి పగ పెంచుకుంది. బిడ్డలు సైతం తండ్రిపై కోపంగా ఉండేలా చేసింది.

నగదు పంపించినా..

పిల్లలు పెద్దవారయ్యారు. వారు తల్లి వద్దే ఉన్నప్పటికీ చదువులకు విజయ్‌కుమార్ నగదు పంపించేవారు. విజయ్‌కుమార్ రెడ్‌క్రాస్ కార్యాలయం పక్కన ఐదంతస్తుల అధునాతన హాస్పిటల్‌ను నిర్మించారు. రోగుల సంఖ్య పెరిగింది. సంపాదిస్తున్న సొమ్మంతా తన కుటుంబానికి ఇవ్వడం లేదని భార్య లోలోపల రగిలిపోసాగింది. అప్పుడప్పుడు కుమారుడు తండ్రి వద్దకు వెళ్లి గొడవ పెట్టుకునేవాడు.

ప్రాణం మీదకు తెచ్చిన ఆస్తి

పోలీసుల చార్జిషీట్ మేరకు విజయ్‌కుమార్ నూతనంగా నిర్మించిన ఆస్పత్రి భవనాన్ని ఎలాగైనా సొంతం చేసుకోవాలనే ఆశ ఉషారాణికి కలిగింది. ఈ నేపథ్యంలో ఆమె తన బిడ్డను రెచ్చగొట్టింది. తండ్రి సంపాదించిన ఆస్తి వేరే వారికి ఖర్చు పెడుతున్నాడని అతడిలో విషం నింపింది. ఆస్తి దక్కాలంటే ఆయన్ని అడ్డు తొలగించుకోవాలని నూరిపోసింది. భర్తను వదిలించుకోవాలన్న ఉషారాణికి కుమారుడు తోడయ్యాడు. ఈ క్రమంలో ఆమె తన మాట వినే న్యాయవాది కునిశెట్టి శ్రీధర్‌తో చేతులు కలిపింది. ఈ నేపథ్యంలో న్యాయవాది కిరాయి హంతకులైన గంగరాజు, పోలురాజుతో కలిసి విజయ్‌కుమార్ హత్యకు పథకం వేశారు. 2015 సంవత్సరం మే 28 అర్ధరాత్రి తర్వాత వేదాయపాళెంలో విజయ్‌కుమార్ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించారు. ఆయన నిద్రిస్తుండగా గొంతు నులిమి ఊపిరాడకుండా చేసి హత్య చేశారు.

ఆర్థిక సంబంధాలుగా..

ఆధునిక సమాజంలో కుటుంబ సంబంధాలు దెబ్బ తింటున్నాయని విజయ్‌కుమార్ హత్య ద్వారా మరోమారు నిరూపితమైంది. ఆస్తి కోసం హత్య చేసి తమ నిండు జీవితాలను జైలుపాలు చేసుకున్నారు. మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా మారుతున్నాయనేందుకు విజయ్‌కుమార్ వ్యవహారం ఒక ఉదాహరణగా నిలుస్తోంది.


జిల్లా కోర్టు వద్ద జనం

బెడిసికొట్టిన ప్లాన్

విజయ్‌కుమార్‌ను హత్య చేసిన తర్వాత నిందితులంతా ఎవరి ఇళ్లకు వాళ్లు వెళ్లిపోయారు. తెల్లవారిన తర్వాత విజయ్‌కుమార్ మరణ వార్త అందరికీ తెలిసింది. ఉషారాణి ఏమీ తెలియనట్లు భర్త మృతదేహాన్ని బొల్లినేని ఆస్పత్రికి తరలించింది. అక్కడ డాక్టర్లు పరిశీలించి అప్పటికే మరణించినట్లు పేర్కొనగా మృతదేహాన్ని బాలాజీనగర్‌లోని తన ఇంటికి తీసుకెళ్లింది. హడావుడిగా అంత్యక్రియలకు ఏర్పాట్లు చేసింది. ఇంతలో విజయ్‌కుమార్ మిత్రులు కొంతమందితో కలిసి ఆత్మకూరుకు చెందిన న్యాయవాది శేషారెడ్డి అక్కడికి వెళ్లారు. మృతదేహాన్ని పరిశీలించి మెడ వద్ద గొంతు నులిమినట్లు ఉండడంతో హత్యగా భావించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు రంగప్రవేశం చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. హత్యగా తేలింది. పోలీసులు విచారించగా కట్టుకున్న భార్య, కన్న బిడ్డ, ఒక న్యాయవాది, మరో ఇద్దరు కిరాయి హంతకులు కలిసి హత్య చేసినట్లు నిర్ధారణ అయింది. దీంతో పోలీసులు చార్జిషీట్లు వేసి కోర్టులో దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో నిందితులకు శిక్ష పడింది. ఈ కేసులో శిక్షపడిన నిందితుడు కునిశెట్టి శ్రీధర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు.

'జూనియర్ అసిస్టెంట్' సెలక్షన్ లిస్ట్ విడుదల

నెల్లూరు(అర్బన్): నెల్లూరులోని దర్గామిట్టలో ఉన్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి అవుట్ సోర్సింగ్ పద్ధతిలో దరఖాస్తు చేసుకున్న వారి ఫైనల్ మెరిట్ లిస్ట్‌తోపాటు సెలక్షన్ లిస్ట్ విడుదల చేశామని ప్రిన్సిపల్ కోమలమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలను ఎస్పీఎస్‌నెల్లూరు.ఏపీ.జీఓవీ.ఇన్/నోటీస్/రిక్రూట్‌మెంట్ వెబ్‌సైట్‌లో చూసుకోవాలన్నారు.

ముస్లిం ఉద్యోగులకు వెసులుబాటు

నెల్లూరు(అర్బన్): పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వానికి చెందిన ముస్లిం ఉద్యోగులకు కార్యాలయ పనిదినాల్లో సాయంత్రం ఒక గంట ముందుగా విధుల నుంచి వెళ్లేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించినట్లు కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రంజాన్ మాసం పూర్తయ్యేంత వరకు ఈ మినహాయింపు ఉంటుందని తెలియజేశారు.

456 మంది గైర్హాజరు

నెల్లూరు(టౌన్): ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలకు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా మొత్తం 456 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జనరల్‌కు సంబంధించి 21,381 మందికి గానూ 21,030 మంది హాజరయ్యారు. 351 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్‌కు సంబంధించి 1,686 మందికి గానూ 1,581 మంది హాజరయ్యారు. 105 మంది గైర్హాజరయ్యారు. అల్లూరులోని ఆర్‌కే జూనియర్ కళాశాలలో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడుతున్న నలుగురు విద్యార్థులను ఇంటర్ బోర్డు పరిశీలకురాలు సౌజన్య డిబార్ చేశారు.

నేడు వైఎస్సార్ ఆసరా నిధుల విడుదల

- లబ్ధిదారుల సంఖ్య : 3,29,815
- జమ చేయనున్న నగదు : రూ 290.17 కోట్లు
- వారంరోజులపాటు ఆసరా ఉత్సవాలు

నెల్లూరు(అర్బన్): పొదుపు మహిళలకు వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా మూడోవిడత రుణమాఫీకి సంబంధించిన నిధులను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం విడుదల చేయనున్నారని డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి తెలిపారు. నెల్లూరులోని కలెక్టరేట్‌లో ఉన్న తన కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం కార్యక్రమాన్ని పొదుపు మహిళలు వీక్షించేలా నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో ఏర్పాట్లు చేశామన్నారు. కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు. 2020–21లో తొలి విడత కింద ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిధిలో 31,569 గ్రూపుల్లోని 3,09,877 మందికి రూ 250.23 కోట్లను, రెండో విడత కింద 2021–22లో 34,323 గ్రూపుల్లోని 3,28,646 మందికి రూ.285.18 కోట్లను బ్యాంక్ ఖాతాల్లో జమ చేసిందన్నారు. ఇప్పుడు మూడో విడతలో భాగంగా కొత్త జిల్లా పరిధిలోని 34,443 గ్రూపుల్లో ఉన్న 3,29,815 మంది మహిళల బ్యాంక్ ఖాతాల్లో రూ.290.17 కోట్లను జమ చేయనున్నారని తెలిపారు. ఈ నిధులకు తోడు బ్యాంకులు మరో రూ.75 వేలను రుణంగా అందించే ఏర్పాట్లను ప్రభుత్వం చేసిందన్నారు. ఈనెల 26 నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు నియోజకవర్గ, మండల స్థాయిల్లో ఆసరా ఉత్సవాలు నిర్వహించి ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో మహిళలకు రుణమాఫీ నిధులు అందిస్తామన్నారు.


మాట్లాడుతున్న పీడీ సాంబశివారెడ్డి

చిరుధాన్యాల పండగ

కస్తూర్బా కళాక్షేత్రంలోనే చిరుధాన్యాల పండగ అనే కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామని పీడీ తెలిపారు. చిరుధాన్యాలతో ఆరోగ్యం బాగుంటుందన్నారు.





'పది'లో నూతన ఒరవడి

- పరీక్ష విధానంలో సమూల మార్పులు
- 11 నుంచి 6 పేపర్లకు కుదింపు
- పేపర్‌–1, పేపర్‌–2 విధానానికి స్వస్తి
- అదనపు సమయంతో విద్యార్థులకు మేలు
- జిల్లాలో 29,401 మంది పదో తరగతి విద్యార్థులు

ఉదయగిరి: పదో తరగతి పరీక్ష విధానంలో సమూల మార్పులు చేస్తూ నూతన ఒరవడికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 11 పేపర్ల విధానానికి స్వస్తి పలికి, ఆరు పేపర్లతో పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. దీంతో కేవలం ఆరు రోజులు మాత్రమే పరీక్షలు జరుగుతాయి. వచ్చే నెల 3వ తేదీన ప్రారంభమయ్యే పరీక్షలు 18వ తేదీ వరకు జరుగుతాయి. జిల్లాలో ప్రభుత్వ, జిల్లా పరిషత్‌, ప్రైవేట్‌ ఉన్నత పాఠశాలల నుంచి పదో తరగతి చదువుతున్న 29,401 మంది విద్యార్థులు పబ్లిక్‌ పరీక్ష రాయనున్నారు. గతంలో పరీక్ష సమయం 3 గంటలు ఉండగా, ప్రస్తుతం 15 నిమిషాలు పెంచారు. ఈ అదనపు సమయం వల్ల ప్రశ్నాపత్రం చదువుకునేందుకు, రాసిన సమాధానాలు సరిచూసుకునేందుకు వెసులుబాటు ఉంటుంది.

విద్యార్థులపై తగ్గిన భారం

ప్రభుత్వం చేపట్టిన నూతన పరీక్ష విధానంలో విద్యార్థులకు ఎంతో మేలు చేకూరనుంది. ఇంటర్నల్స్‌, బిట్‌ పేపర్లు తొలగించి విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు చర్యలు తీసుకొంది. ఉదయం 9.30కు ప్రారంభమై మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు కొనసాగుతాయి. గతంలో ఉన్న పేపరు–1, పేపరు–2 పరీక్ష విధానాన్ని రద్దు చేసి ఒకే పేపరు 100 మార్కులకు నిర్వహించనున్నారు. ఈ విధానంలో విద్యార్థులపై భారం తగ్గి పఠనాసక్తి పెంపొందుతుంది.



దుత్తలూరులోని పాఠశాలలో పబ్లిక్‌ పరీక్షలకు సిద్ధమవుతున్న పదో తరగతి విద్యార్థులు(ఫైల్‌)

పరీక్షలు కట్టుదిట్టంగా..

పదో తరగతి పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ అమలు చేస్తున్నారు. సమయం మించి ఒక్క నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతించరు. పరీక్ష కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్‌ సంబంధింత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యంగా విద్యుత్‌, తాగునీరు, మరుగుదొడ్లు, కుర్చీలు, బల్లలు కొరత లేకుండా చర్యలు తీసుకోనున్నారు. జిల్లాలోని 172 పరీక్ష కేంద్రాల్లో 172 మంది చీఫ్‌లను, 172 మంది డిపార్ట్‌మెంట్‌ అధికారులను నియమించారు. వీరితోపాటు 10 ఫ్లయింగ్‌ స్క్వాడ్‌ బృందాలను కూడా నియమించారు. తద్వారా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పదో తరగతి పరీక్షలను నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది.

సమయం పెంపు ఉపయోగకరం



పరీక్ష సమయం 15 నిమిషాలు పెంచడం విద్యార్థులకు ఎంతో మేలు. ఈ సమయంలో ప్రశ్నపత్రం చదివేందుకు, రాసిన సమాధాన పత్రాలను సరిచూసుకునేందుకు అవకాశం ఉంటుంది. బిట్‌ పేపరు రద్దు, ఇంటర్నల్స్‌ రద్దు కూడా ఉపయోగకరం. గ్రేడ్‌ విధానం రద్దు చేసి మార్కులు ఇవ్వడం హర్షణీయం.

– అనుష్క, పదో తరగతి విద్యార్థిని, దుత్తలూరు

పరీక్ష విధానం మారింది

బోధన ఆధారంగా పదో తరగతి పరీక్ష విధానంలో ప్రభుత్వం మార్పులు చేసింది. దీంతో విద్యార్థుల అభ్యసన పద్ధతిలో మార్పు వస్తోంది. బిట్‌ పేపర్‌ను రద్దు చేసి అదనపు సమయం ఇవ్వడం హర్షణీయం. గ్రేడ్‌ పద్ధతిని రద్దు చేసి మార్కులు ఇస్తారు. దీంతో పై తరగతుల ప్రవేశానికి స్పష్టత ఉంటోంది.

– భిక్షాలు, డిప్యూటీ ఈఓ

క్లుప్తంగా

సమస్యల పరిష్కారానికే సంక్షేమ దివస్‌

- ఎస్పీ సీహెచ్‌ విజయారావు

నెల్లూరు(క్రైమ్‌): నిత్యం విధుల్లో నిమగ్నమై ఉండే సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ సీహెచ్‌ విజయారావు తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం పోలీసు సంక్షేమ దివస్‌ (పోలీసు వెల్ఫేర్‌ డే)ను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పోలీస్‌స్టేషన్లలో, విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది ప్రమోషన్‌, బదిలీలు, సర్వీసు సంబంధిత సమస్యలు, గ్రేడ్‌ ఇంక్రిమెంట్‌, డిప్యుటేషన్‌, భద్రత, హౌసింగ్‌ లోన్‌లకు సంబంధించిన సమస్యలను ఎస్పీ విజయారావుకు విన్నవించారు. సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని ఎస్పీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పొదలకూరు నిమ్మధరలు (కిలో)



పెద్దవి :	రూ.91
సన్నవి :	రూ.80
పండ్లు :	రూ.40

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్‌ ధరలు



బ్రాయిలర్‌ (లైవ్‌) :	121
లేయర్‌ (లైవ్‌) :	75
బ్రాయిలర్‌ చికెన్‌ :	212
బ్రాయిలర్‌ స్కిన్‌లెస్‌ :	236
లేయర్‌ చికెన్‌ :	128

క్షయ రహిత జిల్లాగా మార్చేందుకు కృషి

- డీఎంహెచ్‌ఓ డాక్టర్‌ పెంచలయ్య



క్షయపై అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్‌ పెంచలయ్య

నెల్లూరు(అర్బన్‌): క్షయ(టీబీ) రహిత జిల్లాగా నెల్లూరును మార్చేందుకు వైద్యశాఖ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు కలిసి పని చేయాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్‌ పెంచలయ్య సూచించారు. ప్రపంచ టీబీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుని అడిషనల్‌ డీఎంహెచ్‌ఓ, జిల్లా టీబీ నియంత్రణాధికారి డాక్టర్‌ వెంకటప్రసాద్‌ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని సెయింట్‌ జోసఫ్‌ ఆస్పత్రి నుంచి జిల్లా వైద్యశాఖ కార్యాలయం వరకు క్షయ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డీఎంహెచ్‌ఓ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం జిల్లా వైద్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన సభలో డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ క్షయనివారణ కోసం ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందన్నారు. ప్రజలు అవగాహన పెంచుకుని ఏమాత్రం అనుమానిత లక్షణాలు కనిపించినా ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా టీబీని నివారించవచ్చని తెలిపారు. జిల్లా టీబీ నియంత్రణాధికారి, అడిషనల్‌ డీఎంహెచ్‌ఓ డాక్టర్‌ వెంకటప్రసాద్‌ మాట్లాడుతూ తమ శాఖ ఆధ్వర్యంలో గత సంవత్సరం 40 వేల మందికి పైగా గళ్ల పరీక్షలు నిర్వహించామన్నారు. క్షయ ఉన్న వారికి ప్రభుత్వం పౌష్టికాహారం కోసం ప్రతి నెలా రూ.500 ఆరు నెలలపాటు అందిస్తుందని తెలిపారు. అలాగే టీబీ నివారణకు అత్యంత ఖరీదైన మందులను ఉచితంగా అందిస్తుందన్నారు. అలాగే ప్రధానమంత్రి టీబీ ముక్త భారత్‌ అభియాన్‌ కింద దాతలు ముందుకువచ్చి టీబీ రోగులకు పౌష్టికాహారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

అవార్డులు

క్షయ నివారణలో భాగంగా ఎక్కువగా కేసులు గుర్తించిన వారికి, వారికి సక్రమంగా చికిత్స అందించిన వారికి, ల్యాబ్‌ టెక్నీషియన్లకు, ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలకు, కేసుల సమాచారం సకాలంలో అందించిన ప్రైవేట్‌ డాక్టర్లకు, స్వచ్ఛంద సంస్థల సభ్యులకు ఈ సందర్భంగా అవార్డులు అందించారు. జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్‌ బ్రిజిత, డాక్టర్‌ వెంకటరమణ, పలువురు డాక్టర్లు, పీఎంపీ అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్‌, బొల్లినేని, సుచరిత నర్సింగ్‌ కళాశాలల విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

నెల్లూరు(క్రైమ్‌): ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఓ వ్యక్తి పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల సమాచారం మేరకు.. నగరంలోని నేతాజీనగర్‌ ఆరోవీధిలో విజయబాబు(57) – సంఘమిత్ర దంపతులు నివాసం ఉంటున్నారు. వారికి నిఖిల్‌, నితిన్‌ కుమారులు. విజయబాబు సూళ్లూరుపేట మండలంలోని ఓ పీహెచ్‌సీలో నేత్ర విభాగంలో అధికారిగా పనిచేస్తున్నారు. కుమారులిద్దరినీ హైదరాబాద్‌లో చదివిస్తున్నారు. విజయబాబు గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. ఈ నెల 23న రాత్రి ఆయన ఇంట్లో నుంచి బయటకు వెళ్లారు. భర్త ఎంతకీ రాకపోవడంతో సంఘమిత్ర బంధువులకు ఫోన్‌చేసింది. అందరూ కలిసి వెతుకుతుండగా పొదలకూరు రోడ్డు వాటర్‌ట్యాంకు సమీపంలోని పార్క్‌మెట్ల వద్ద విజయబాబు అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గుర్తించి ఇంటికి తీసుకెళ్లారు. అనంతరం చికిత్సనిమిత్తం ఆయనను నగరంలోని ఓ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఎలుకలమందు తాగాడని, పరిస్థితి విషమంగా ఉందని, వేరే ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించగా కుటుంబసభ్యులు ఇంకో ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్సపొందుతూ శుక్రవారం విజయబాబు మృతిచెందాడు. ఈ మేరకు మృతుడి భార్య వేదాయపాళెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం జీజీహెచ్‌ మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆభరణాలు దోచేసి.. ఆపై వదిలేసి

- బాలుడిని ఆటోలో ఎత్తుకెళ్లి నగలు దోచుకుని పరారైన వృద్ధురాలు
- గంటల వ్యవధిలోనే బాలుడిని గుర్తించి తల్లికి అప్పగించిన పోలీసులు



సీసీ ఫుటేజ్‌లో నడుచుకుంటూ వెళుతున్న బాలుడు

నెల్లూరు(క్రైమ్‌): అమ్మమ్మతోపాటు గుడికి వచ్చిన మూడేళ్ల బాలుడిని గుర్తుతెలియని వృద్ధురాలు కిడ్నాప్‌ చేసి ఒంటిపైనున్న బంగారు ఆభరణాలు దోచుకెళ్లిన ఘటన నగరంలో కలకలం రేకెత్తించింది. నగర డీఎస్పీ డి.శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో అప్రమత్తమైన పోలీసులు గంటల వ్యవధిలోనే బాలుడిని గుర్తించి బాధిత కుటుంబసభ్యులకు అప్పగించారు. వివరాలు.. బీవీనగర్‌లోని ఓ బార్‌ అండ్‌ రెస్టారెంట్‌ సమీపంలో నివాసం ఉంటున్న టి.పద్మ – రమణయ్య దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె ఇంద్రజకు వైఎస్సార్‌ జిల్లాకు చెందిన శ్రీకాంత్‌తో వివాహమైంది. వారికి మూడేళ్ల సవ్యసాక్షిత్‌ కుమారుడు. ఇంద్రజ చెన్నైలో సాఫ్ట్‌వేర్‌ ఇంజినీర్‌ కాగా ప్రస్తుతం వర్క్‌ఫ్రమ్‌ హోమ్‌ చేస్తోంది. ఇంద్రజ – శ్రీకాంత్‌ల నడుమ మనస్పర్థల నేపథ్యంలో ఇంద్రజ తన కుమారుడితో కలిసి ఆరు నెలలుగా తల్లి వద్దనే ఉంటోంది. శుక్రవారం 10.30 గంటలకు ఇంద్రజ తన తల్లిని, కుమారుడిని స్కూటీపై రాజరాజేశ్వరి గుడి వద్ద వదిలివెళ్లింది. పద్మ గుడిలో పూజలు చేస్తుండగా సవ్యసాక్షిత్‌ ఆడుకుంటూ ఉన్నాడు. పూజల అనంతరం ఆమె మనవడి కోసం చూడగా కనిపించలేదు. కన్నీటిపర్యంతమైన ఆమె కుమార్తెకు ఫోన్‌ చేసి జరిగిన విషయాన్ని వివరించింది. దీంతో ఇంద్రజ తన సోదరితో కలిసి గుడి వద్దకు చేరుకుంది. సవ్యసాక్షిత్‌ కోసం గుడిలో మరోసారి గాలించి అనంతరం అక్కడి సీసీ ఫుటేజీలను పరిశీలించారు. అయితే సుమారు 12.45 గంటల సమయంలో గుర్తుతెలియని వృద్ధురాలు సవ్యసాక్షిత్‌కు నీళ్లు తాగించింది. అనంతరం ఆమె పోస్టల్‌కాలనీ వైపున్న ద్వారం ద్వారా బయటకు వెళుతుండగా బాలుడు ఆమెను వెంబడిస్తూ గుడిబయటకు వెళ్లాడు. ఆమె బాలుడిని ఎత్తుకుని అటుగా వెళుతున్న ఆటోలో ఎక్కి పరారవుతున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఈ దృశ్యాలను చూసిన పద్మ, ఆమె కుమార్తెలు కన్నీరుమున్నీరుగా విలపించారు. బాలుడి కిడ్నాప్‌ విషయాన్ని స్థానికులు దర్గామిట్ట పోలీసులకు సమాచారం అందించగా నగర డీఎస్పీ డి.శ్రీనివాసరెడ్డి, దర్గామిట్ట ఇన్‌స్పెక్టర్‌ సీహెచ్‌ సీతారామయ్య, ఎస్సై రమేష్‌బాబు సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని బాధితుల నుంచి వివరాలు సేకరించారు. సీసీ పుటేజ్‌లను పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా పోలీసులను అప్రమత్తం చేశారు. బాలుడి ఫొటో, కిడ్నాపర్‌ వెళ్లిన ఆటో నంబర్‌ను జిల్లాలోని పోలీసు అధికారులకు పంపి తనిఖీలు ముమ్మరం చేశారు. ఎంజీబీ మాల్‌ వద్ద ఆటోను గుర్తించి ఆటోడ్రైవర్‌ పెంచలయ్యను విచారించారు. కిడ్నాపర్‌ తొలుత సారాయంగడి సెంటర్‌లోని రెడ్‌క్రాస్‌ వరకు అని చెప్పిందని, అక్కడకు వెళుతుండగా ఆత్మకూరు బస్టాండ్‌ వద్ద వదలమని చెప్పడంతో బస్టాండ్‌లో పామూరు బస్సులు ఆగేవద్ద వదిలివచ్చానని ఆటోడ్రైవర్‌ పోలీసులకు తెలిపాడు.

బస్టాండ్‌లో వదిలేసి పరారు

కిడ్నాపర్‌ బాలుడి మెడలో ఉన్న ఆంజనేయస్వామి బంగారు డాలర్‌, చేతులకున్న ఒకటిన్నర సవర్ల బంగారు గాజులను దోచుకుని ఆత్మకూరు బస్టాండ్‌లో వదిలి పరారైంది. బాలుడు ఏడుస్తుండడాన్ని గమనించిన ఆర్టీసీ సిబ్బంది నవాబుపేట పోలీసులకు సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికి చేరుకుని కిడ్నాప్‌కు గురైన బాలుడేనని గుర్తించారు. దీంతో దర్గామిట్ట పోలీసులకు బాలుడ్ని అప్పగించారు. వారు నగర డీఎస్పీ డి.శ్రీనివాసరెడ్డి సమక్షంలో బాలుడిని తల్లి, అమ్మమ్మలకు క్షేమంగా అప్పగించారు. గంటల వ్యవధిలోనే సవ్యసాక్షిత్‌ను సురక్షితంగా అప్పగించిన పోలీసులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా కిడ్నాపర్‌ కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

జోనల్‌ ఇన్‌చార్జిగా తలారి

నెల్లూరు(సెంట్రల్‌): వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన తలారి రాజేంద్రను వైఎస్సార్‌ సేవాదళ్‌ జోనల్‌(వైఎస్సార్‌, నెల్లూరు, తిరుపతి జిల్లాల) ఇన్‌చార్జిగా నియమిస్తున్నట్లు పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంది.

పురుగుమందు తాగి ఆత్మహత్య

బిట్రగుంట: ఇటీవల కురిసిన అకాల వర్షానికి తాను సాగు చేసిన పంట దెబ్బతినడంతో దిక్కుతోచని స్థితిలో కౌలురైతు పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బోగోలు మండలం పాతబిట్రగుంటలో శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాలు.. పాతబిట్రగుంటకు చెందిన పరుసు రమణయ్య (48) స్థానికంగా 11 ఎకరాలు కౌలు తీసుకుని వరి సాగు చేశాడు. ఇందుకోసం బ్యాంకులో రుణం తీసుకున్నాడు. పంట కోత దశలో కురిసిన వర్షాలకు తీవ్రంగా దెబ్బతినగా కూలీల సాయంతో పంటను కాపాడుకునేందుకు ప్రయత్నించాడు. గురువారం మరోమారు కురిసిన జల్లులకు పంట పూర్తిగా దెబ్బతింది. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన రమణయ్య విషగుళికలు తిని ఆత్మహత్యకు ప్రయత్నించాడు. చికిత్స నిమిత్తం కావలి ఏరియా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. రమణయ్యకు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేశారు.

జూనియర్‌ సివిల్‌ జడ్జిగా పొదలకూరు వాసి

- అభినందించిన దేవాంగ అసోసియేషన్‌ నాయకులు



పొదలకూరు: పట్టుదల ఉంటే ఎలాంటి లక్ష్యాన్నయినా సాధించవచ్చన్న సూక్తిని ఓ యువకుడు నిజం చేశాడు. గతేడాది తెలంగాణ రాష్ట్ర హైకోర్టు నిర్వహించిన రాత పరీక్షల్లో ప్రతిభ కనబరచి జూనియర్‌ సివిల్‌ జడ్జిగా ఎంపికయ్యాడు. అతనే పొదలకూరు పట్టణంలోని దేవాంగవీధికి చెందిన మదిర సుధాకర్‌ – రమాదేవి దంపతుల కుమారుడు ఈశ్వరవెంకటప్రసాద్‌. చేనేత కుటుంబానికి చెందిన ఈశ్వరవెంకటప్రసాద్‌ ఇటీవల రాత పరీక్షలో నెగ్గి జూనియర్‌ సివిల్‌ జడ్జిగా ఎంపికైన సందర్భంగా పొదలకూరు పట్టణానికి చెందిన చేనేత కార్మిక సంఘాల నాయకులు అభినందించారు. ఈశ్వరవెంకటప్రసాద్‌ 5వ తరగతి వరకు పొదలకూరులో, అనంతరం నెల్లూరులోని ఎస్‌ఆర్‌కే స్కూల్లో పదో తరగతి, మాస్టర్‌ మైండ్స్‌లో ఇంటర్మీడియట్‌, నారాయణ డిగ్రీ కాలేజీలో బీఏ చదివారు. ఢిల్లీ యూనివర్సిటీలో ఎల్‌ఎల్‌బీ, నేషనల్‌ లా స్కూల్‌ ఆఫ్‌ ఇండియా, బెంగళూరులో ఎల్‌ఎల్‌ఎం పూర్తి చేశారు. మరో మూడు మాసాల్లో ఆయన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం ఈశ్వరవెంకటప్రసాద్‌ కుటుంబం నెల్లూరులో నివాసం ఉంటోంది.

మహిళ అనుమానాస్పద మృతి

నెల్లూరు(క్రైమ్‌): మహిళ అనుమానాస్పద మృతిపై సంతపేట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. సంతపేట కామాక్షినగర్‌లో విజయలక్ష్మి(53) నివాసం ఉంటున్నారు. ఆమె ఇంట్లో ఇబ్రహీం పనిచేస్తున్నాడు. ఈ నెల 22న ఆయన వెంగళరావ్‌నగర్‌లో నివాసం ఉంటున్న యజమానురాలి మేనకోడలు పుష్పలతకు ఫోన్‌ చేసి విజయలక్ష్మి ఆరోగ్యం సరిగా లేదని ఆస్పత్రికి తీసుకెళుతున్నామని చెప్పాడు. దీంతో పుష్పలత తన బంధువులతో కలిసి ఆస్పత్రికి వెళ్లి విజయలక్ష్మి కోసం ఆరా తీయగా ఆమె ఆస్పత్రికి తీసుకువచ్చే సమయానికే మృతిచెందడంతో ఇంటికి పంపేశామని వైద్యులు తెలిపారు. దీంతో పుష్పలత అత్త ఇంటికి వెళ్లింది. ఇంటి వద్ద ఐస్‌బాక్స్‌లో ఉంచిన విజయలక్ష్మి మృతదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమైంది. ఆమె మృతి అనుమానాస్పదంగా ఉందని విచారించి న్యాయం చేయాలని ఈ నెల 23న అర్ధరాత్రి సంతపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

WANTED
బుజబుజ నెల్లూరు సమీపంలో గల ప్రముఖ లక్కీ ఫోర్డ్ కార్ల షోరూమ్‌ నందు పనిచేయుటకు ఈ క్రింది వారు కావలెను.
- కస్టమర్‌ రిలేషన్‌షిప్‌ మేనేజర్‌
- కస్టమర్‌ రిలేషన్‌షిప్‌ ఎగ్జిక్యూటివ్స్‌ అర్హత: డిగ్రీ
- టెక్నీషియన్స్‌ అర్హత: ITI/డిప్లొమా
- డ్రైవర్స్‌
ఆసక్తిగల అభ్యర్థులు వెంటనే సంప్రదించండి
✆ 9908542222

సాక్షి క్లాసిఫైడ్స్‌



EDUCATION

DIRECT FINAL YEAR
■Last Chance:10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA.Regular/lateral entry.9381287629 [T-4108]

TRAINING
■సుముహూర్తం ఈవెంట్స్‌ నందు శ్రీ అభ్యర్థులకు ఉచితంగా వీడియో ఎడిటింగ్‌ ట్రైనింగ్‌ ఇచ్చి, ఉద్యోగ అవకాశం కూడా కలుగజేయబడును. సంప్ర: 81848 08480. [NA 3090]

REAL ESTATE
■ప్లాట్లు కొనబడును. నెల్లూరులోని ఆదిత్య, అపోలో, ద్వారకామయి, జనచైతన్య, MG బ్రదర్స్‌ మరియు ఇతర లేఅవుట్ల లోని ప్లాట్లు కొనబడును. 93464 48054, 79812 46665. [N-1227218]

FLAT FOR SALE
■నెల్లూరులోని పెద్దచెరుకూరు (అల్లీపురం, సిరి గార్డెన్‌) నందు అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్‌ అమ్మబడును. లోన్‌ సౌకర్యం కలదు. సంప్ర: మల్లి శీనయ్య,97019 04999, 93913 06399. [NA-5441]

HOUSE FOR SALE
■లేక్‌వ్యూ కాలనీలో 4వ వీధిలో వెస్ట్‌ ఫేస్‌ హౌస్‌ అమ్మకమునకు కలదు. మొత్తం విస్తీర్ణం 16.5 అం॥లు. సుమారు 45 అం॥ల 2 అంతస్తుల ఇల్లు కలదు. సంప్ర: 99520 70593, 92464 85486. [N-1227220]

LAND FOR SALE
■For Sale 163 Acres Single-Bit prime Land, Clear Title, Road-facing. Close to Vijayawada - Nagpur Expressway, Excellent Environment for Living, Business and agriculture, High iron soil. Nawabpet(V), Chityala(M), Bhupalpally(D). Contact : 7675868777, 9390085828. info@amodagroup.com [HA-26365]
■నెల్లూరుకు 20 కి.మీ. దూరంలో (ముదివర్తి) అన్ని పంటలకు అనుకూలమైన ఒరిజినల్‌ పట్టా 7 ఎకరాలు మెట్ట భూమి అమ్మబడును. వివరాలకు సంప్రదించండి. సెల్‌ : 94904 26336. [N-1227219]

CHANGE OF NAME
I, BOGIREDDY SWETHA (Old Name) resident of D. no:27-2-1725, Mudi Venkata Sesha Reddy Street, Behind Geethanjali school, Balaji Nagar, Nellore-524002, SPSR NELLORE dt, AP. Here by declare that I have changed my name as GUVVALA SWETHA SREE (New Name) W/O: GUVVALA VIHAR REDDY.

PLOT FOR SALE
■నెల్లూరు నగర కార్పొరేషన్‌ పరిధిలో మరియు నెల్లూరుకి అన్ని వైపులా NUDA అప్రూవ్‌ ప్లాట్స్‌ అమ్మకమునకు కలవు. స్పాట్‌ రిజిస్ట్రేషన్‌. బ్యాంక్‌ లోన్‌ కలదు. సంప్ర: 96526 67237. [NA-21861]
■జొన్నవాడ రోడ్డు బొల్లినేని హౌసింగ్‌ ప్రాజెక్టుకు సమీపంలోని ప్లానెట్‌–9 లేఅవుట్‌లో ప్లాట్లు కలవు. అంకణం ధర: 90,000/-. వివరాలకు సంప్రదించండి. 93909 97882 [NA-10496]
■సూళ్లూరుపేట అపాచీ దగ్గర NH-5 పేసింగ్‌ 150 అంకణాల కమర్షియల్‌ స్థలం కలదు. అంకణం ధర : రూ. 1,50,000/-. వివరాలకు సంప్రదించండి. సెల్‌ : 93909 97882. [NA-10495]
■నెల్లూరు చిల్డ్రన్స్‌ పార్క్‌ రోడ్‌ 3వ వీధిలో 15 అం॥ ప్లాట్‌ అమ్మబడును. 4 గ్రూప్‌ హౌస్‌లు బుకింగ్‌ జరుగుచున్నవి. ముత్తుకూరులో 750 అం॥ ప్లాట్‌ అమ్మకం /లీజ్‌. సెల్‌: 63021 57915 [N-1226234]
■NUDA Aproved Plots NH-5 క్రిష్ణపట్నం పోర్టురోడ్‌ జంక్షన్‌ నందు హౌస్‌ ప్లాట్లు అమ్మకానికి కలవు. వివరములకు సంప్రదించండి: 94410 04240, 89776 66865. [NA-1511]
■గూడూరు చిల్లకూరు బైపాస్‌ దగ్గరలో ఆనందవిహార్‌ మెగా వెంచర్స్‌ నుండి అప్రూవ్‌ లేఔట్‌ తో అంకణం కేవలం 45,000/- మాత్రమే అన్ని వసతులతో ఇల్లు కట్టుకొనుటకు సంప్ర: 7661942666, 8639975344 [H-796738]
■కాకుపల్లి,సింధూ,తపోవన్‌ ప్లాట్‌ నెం. 2,3,4. PALM Cost ప్లాట్‌ నెం.77, బాలాజీనగర్‌ సిటీ ప్లాట్‌ నెం.7,M.K. లే అవుట్‌లో ప్లాట్‌ నెం. 19, గుండ్ల పాళెం మెయిన్‌రోడ్డు ప్లాట్‌ అమ్మబడును. సంప్రదించండి: 98664 10052. [N-1227214]

TO-LET
■Require Independent House with 4-5 Bedrooms for residence purpose in Dargamitta/Maguntalayout/ in any decent colony area. Contact: 92487 40050. [NA-627]
■కావలి D.No.10-39-9, జనతాపేట నార్త్‌, 1వ లైను,1వక్రాస్‌రోడ్‌, గ్రౌండ్‌ఫ్లోర్‌ అన్ని సౌకర్యములు గల ఇల్లు బాడుగకు ఇవ్వబడును. శాఖాహారులకు ప్రాధాన్యత ఇవ్వబడును. 94405 40051. [NA-5457]
■బుజబుజనెల్లూరు దగ్గర ఆఫీసు, గోడౌన్‌ మరియు వాచ్‌మెన్‌ రూముతో కలిపి బాడుగకు ఇవ్వబడును. వివరములకు సంప్రదించండి. సెల్‌ : 90105 59955. [NA-10490]

SERVICES
■పర్సనల్‌, బిజినెస్‌,ప్రాపర్టీ, ల్యాండ్స్‌ & వ్యవసాయ భూములపై మార్టిగేజ్‌ చేసుకొని అతి తక్కువ వడ్డీకి వారం రోజులలో రుణంఇవ్వబడును. ఏజెంట్స్‌ కావలెను. 8598800260, 8901923173. [T-1783]

PASSPORT LOST
I, BOGIREDDY SWETHA D/O: BOGIREDDY RAMANA REDDY resident of D.no:27-2-1725, Mudi Venkata SeshaReddy Street, Behind Geethanjali school, Balaji Nagar, Nellore-524002, SPSR NELLORE dt, AP. I have lost my passport bearing no: U1859001 at children's park opposite Xerox Center on 11-03-2023. If anyone found please inform at the above address.

ASTROLOGY
■శ్రీదుర్గామాత జ్యోతిష్యాలయం: వశీకరణం, ప్రేమ, పెళ్ళి,విద్యా,ఉద్యోగం, వ్యాపారం, కోర్టు, కుటుంబ, భార్యభర్తల ఏ సమస్యకైనా 100% పరిష్కారం. వెంటనే సంప్ర: 8897052328 [G-6537]

BUSINESS OFFER
■Capro కంపెనీ ప్రొవైడ్‌ అన్ని రకములైన బిజినెస్‌ ప్రాపర్టీ ప్రాజెక్టు కొరకు LAP & Agent's కావలెను, మంచి జీతం + కమీషన్‌, ✆ 9319814720. [T-1196145]

డిస్ట్రిబ్యూటర్స్‌ కావలెను
■ఎక్కువధర మెషినుతోవచ్చే TDS, ఆల్కలైన్‌, AO, - ORPలతో కూడిన మంచి నీటిని చాలా తక్కువధర ప్రొడక్టుతో ప్రతిఇంటికీ ఇచ్చేందుకు డీలర్స్‌ కావాలి. ✆ 77993 57879 [O-759018]

GOLD FINANCE

HEALTH CARE
■నడుము,మోకాళ్ళు, మడిమలు, మెడ, భుజము నెప్పులకు,తిమ్మిరులకు,షుగరు వ్యాధులకు చికిత్స చేయబడును.అఖిలయశీల్స్‌,ఎముకలు నరములు హాస్పిటల్‌,రమేష్‌రెడ్డినగర్‌,NLR.0861-2327077. [NA- 2436]

MARRIAGE SERVICE
■శ్రీరస్తు మ్యారేజ్‌ బ్యూరో : గత 20 సం॥ అనుభవంతో అన్ని కులములు- మతముల వారికి త్వరగా మంచి సంబంధము చూపబడును. 1st & 2nd మ్యారేజ్‌ సంబంధములు చూడబడును. ఫీజు& ఇతర వివరములకు సెల్‌:6305709040 [NA-1500]

TAILORING
■మీకు టైలరింగ్‌ వచ్చా! మీ ఇంటి వద్దే ! మిషన్‌ కల్గి ఉంటే 9-16వేల వరకు సంపాదన. మా ఫ్యాక్టరీలో నైటీలు, నైట్‌ దుస్తులు కుట్టవలెను. హోల్‌సేల్‌గాఅమ్ముకోవచ్చు.సంప్ర:9440640514 [NA-11393]

WANTED
■A Computer Institute required Faculty to teach JAVA, Python, MS-Office, Tally, Exp: 2-3 yrs in respected subjects. Having good teaching knowledge. 99499 21480. [NA-2817]
■Wanted Female Tally Accountant (Freshers also) for Viranchi Marketing and Communications. Contact : 97019 55118, 92464 31118. [NA-21870]
■Wanted Good looking girl for receptionist with computer knowledge. Any Degree. Con: JB Facilites Management Services. B.V.Nagar, NLR. Slry: 15K. 95055 45829. [NA-21871]
■JOB VACANCY. Age 18 to 45, 10th to Any Degree, Office job 18,000 to 25,000, Work from home 15,000 to 18,000, ✆ 9059940157. [T-1145]

■URGENT REQUIREMENT AT GUDUR for Manufacturing Company. Drivers-05, Fitters-12, Welder-12 and Business Development Associate-10 (Any Graduate). Please Mail us at : job.gdrp@gmail.com [N-1226002]
■ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్‌ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000–20,000 వరకు జీతం మరిన్ని వివరాలకై. 9063132743 [G-795264]
■ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌/ఫుల్‌టైం పోస్టల్‌ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్‌. ఫ్రీ బుక్‌లెట్‌ కొరకు 9059509586 [G-795268]
■జిరాక్స్‌ షాపు నందు పని చేయుటకు కంప్యూటర్‌ అనుభవం ఉన్న యువకులు కావలెను. వివరములకు సంప్రదించండి: 91607 11786. [NA-5433]
■మా PTG పెట్రోల్‌ బంకు నందు పని చేయుటకు పంప్‌ బాయ్స్‌ కావలెను. జీతం : 14,000/-. ఆసక్తి గల వారు సంప్రదించండి. సెల్‌ : 99499 66767, 79812 56333. [N-1226230]
■నెల్లూరు వంటపాళెంలోని ప్రముఖ ఆయిల్‌ కంపెనీలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్‌ కావలెను. 12 గం॥ డ్యూటీ, జీతం: 15,000/-. ఫ్రీ రూం. PF, ESI కలదు. సెల్‌: 99594 44086. [NA-21869]
■ఫెయిత్‌ డా॥ రమణి BPT, MIAP, 10th చదివిన అమ్మాయిలు ఫిజియో అసిస్టెంట్లుగా, ఆయా, డ్రైవర్‌ కావలెను. మధురా స్వీట్స్‌ ఎదురు వీధి, బృందావనం 2వ వీధి, నెల్లూరు. 92464 65433 [NA-21872]
■నెల్లూరు టౌన్‌లో ప్రముఖ మెడికల్‌ షాపులో పని చేయుటకు అనుభవం కలిగిన బాయ్స్‌ / గర్ల్స్‌ వెంటనే కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్‌ : 75698 97700. [NA-21873]
■హెవీ మోటార్‌ వెహికల్‌ డ్రైవర్లు కావలెను. 7 సం॥ అనుభవం కల వారు, మరియు లైట్‌ వెహికల్‌ డ్రైవర్లు కావలెను. 3 సం॥ అనుభవం. శ్రీ దుర్గా ఫుడ్స్‌, నెల్లూరు. సెల్‌ : 95050 79017. [NA-5113]
■నెల్లూరు రైల్వేఫీడర్స్‌ రోడ్డులోని ప్రముఖ ఆక్వా కంపెనీలో పని చేయుటకు లేడి రిసెప్షనిస్ట్‌ మరియు ఆఫీస్‌ అసిస్టెంట్‌ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్‌: 94400 44875. [NA-5455]
■శ్రీ మ్యారేజ్‌ కన్సల్టెన్సీ నందు పని చేయుటకు లేడి రిసెప్షనిస్ట్‌ కావలెను. అడ్రస్సు: కొండాయపాళెం గేట్‌ ఎదురు వీధి, నెల్లూరు. వివరాలకు సంప్ర: 88855 67277, 89850 48177. [NA-5454]
■నెల్లూరు ఏరియాలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం:13,000/- ఫ్రీ రూమ్‌, వీక్లీ ఆఫ్‌ కలదు. వివరాలకు సంప్రదించండి. సెల్‌ : 86395 08437. [NA-10493]
■మా సంస్థలో పని చేయుటకు 2 వీలర్‌ కలిగిన మహిళలు/పురుష అభ్యర్థులు కావలెను. జీతం: 20,000/-.సంప్ర:DPఎంటర్‌ప్రైజెస్‌, మాగుంట లేఅవుట్‌, నెల్లూరు. సెల్‌: 74162 30509 [NA-10494]
■ప్రముఖ టెక్స్‌టైల్స్‌ & రెడీమేడ్స్‌ నందు పని చేయుటకు సేల్స్‌మెన్‌ (జీతం : 11000/- +) హెల్పర్స్‌ (జీతం : 9000/- +) కావలెను. పాత రాధా థియేటర్‌వీధి, నెల్లూరు. 94402 03097. [NA-614]
■ప్రముఖ సంస్థలో పార్ట్‌ / ఫుల్‌ టైమ్‌ పనిచేయుటకు స్త్రీ / పురుషులు అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12,000/-. ఫోన్‌ : 80084 01243 [V- 5664]
■ప్రముఖ సెక్యూరిటీ కంపెనీలో పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్‌, సెక్యూరిటీ గార్డులు కావలెను. ఆకర్షణీయమైన జీతం+ఫ్రీ రూం, సౌకర్యం ✆ 96768 01983, 99594 54050 [B-786538]

■మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్‌ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని 3500/- సంపాదించుకోండి. వాట్సాప్‌ చేయండి. 9573633520, 9059633520 [M-1190652]
■గ్లోబల్‌ సర్టిఫైడ్‌ కంపెనీ నందు గొప్ప అవకాశం. ఇంటి వద్ద చేస్తూ నెలకు 20 వేలు పైన సంపాదన, నిరుద్యోగులు, గృహిణులు, 18+అందరు అర్హులే ✆ 91829 03353 [B-1000]
■అతి తక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే పాత రికార్డ్స్‌ చూసి కొత్తరికార్డ్స్‌ వ్రాసినందుకు వారంవారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్‌ చేయండి. 7730899503 [G-530]
■హరేకృష్ణ హోంకేర్‌ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్‌ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీతం: 16K-18K. విజయవాడ. Ph: 9640528899, 9640648899 [HA-1117]
■VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను.ఆయా,వార్డ్‌ బాయ్స్‌ ,నర్సులు, వంటవారు, RMP. Dr. Q:5th-డిగ్రీ, 10-30వేలు జీతం. భో+రూం ఫ్రీ. Hyd. 7893583999 [HA-1124]
■MEGA GROUP MAN POWER & Security సంస్థ విస్తరణలో భాగంగా AP & TS లలో జిల్లాల వారీగా ఈ ఫీల్డ్‌లో అనుభవమున్న వారికి ఫ్రాంఛైజ్‌ ఇవ్వబడును. (పెట్టుబడి లేదు). సెల్‌ : 70326 10569, 70931 25169. [NA-5449]
■1.నెల్లూరు సిటీలో ప్రముఖ సంస్థ నందు పని చేయుటకు 40 సం॥లోపు (జంట్స్‌) స్టాఫ్‌ కావలెను. 2. స్టాఫ్‌ అసిస్టెంట్స్‌ 10 మంది, 3. మార్కెటింగ్‌ స్టాఫ్‌ 10 మంది, 4. ఆడిటర్‌ ఆఫీసు నందు పని చేసే అకౌంటెంట్స్‌ 5 మంది కావలెను. సంప్ర : 94942 88807 [NA-21865]
■నెల్లూరు నగరంలో ప్రముఖ రియల్‌ ఎస్టేట్‌ సంస్థ నందు పని చేయుటకు అనుభవజ్ఞులైన సైట్‌ సూపర్‌వైజర్‌ - 5 మంది, అకౌంటెంట్స్‌ - 5 మంది కావలెను. అభ్యర్థులు పూర్తి బయోడేటా, ఆధార్‌ కార్డు మరియు పాన్‌ కార్డు జిరాక్స్‌ కాపీలతో సంప్రదించగలరు. 94942 88807 [NA-21866]
■సేల్స్‌మెన్‌, బిల్లింగ్‌ స్టాఫ్‌: నెల్లూరులోని ప్రముఖ జ్యూయెలరీ షోరూంలో పని చేయుటకు 35 సం॥ లోపు ఇంటర్‌ చదివి అనభవం గల వారు సేల్స్‌మెన్‌గా, కంప్యూటర్‌ నాలెడ్జ్‌ గల వారు బిల్లింగ్‌ కౌంటర్‌కు కావలెను. ఆకర్షణీయమైన జీతం, ఇన్సెంటివ్స్‌. 93921 93680, 0861 2308440 [NA-2439]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్‌ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్‌ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్‌ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్‌ / డిపాజిట్‌ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
ప్రతి రోజు క్లాసిఫైడ్స్‌ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.